రైతులను నిర్లక్ష్యం చేస్తున్న మోదీ ప్రభుత్వం

● సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి శివకుమార్

సూర్యాపేటలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 15: ఢిల్లీలో రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగించడాన్ని ఖండిస్తూ సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక తెలంగాణ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ.. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రైతులను, కార్మికులను నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అంబానీ, అదానీలకు అండగా నిలబడుతూ వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేసే దిశగా అడుగులు వేస్తుందని ఆరోపించారు. వెంటనే రైతుల డిమాండ్లు నెరవేర్చాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సారింగుల వెంకన్న, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్, అరుణోదయ జిల్లా నాయకులు గొడ్డలి నర్సన్న, చంద్రకళ, సయ్యద్, సంతోషి, రేణుక, రమేశ్, రాహుల్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : ఢిల్లీలో నిరసన వ్యక్తం చేస్తున్న రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగించడాన్ని ఖండిస్తూ ఆదివారం పట్టణంలోని చౌరస్తా వద్ద సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. రైతులు తమ డిమాండ్లను నెరవేర్చాలని నిరసన వ్యక్తం చేస్తుంటే, వారిపై పోలీసులతో బయోగ్యాస్ ప్రయోగించడం సరికాదన్నారు. నాయకులు అంబటి బిక్షం, వాస పల్లయ్య, సయ్యద్ హుస్సేన్, వాస కరుణాకర్, లక్ష్మి, పావని, వినయ్‌కుమార్, రజాక్, నాగేంద్ర, యాదగిరి, దేవయ్య, పుల్లమ్మ పాల్గొన్నారు.

'వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి'



విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేస్తున్న రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 15: నిరుపేద, మధ్య తరగతి ప్రజలు ఉచిత మెగా వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, సూర్యాపేట జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోదాల రంగారెడ్డి అన్నారు. రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని మలక్‌పేట యశోద ఆసుపత్రి సహకారంతో ఆదివారం స్థానిక బేబిమూన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. చిన్న చిన్న అనారోగ్య సమస్యలకు ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా, అక్కడి వైద్యులనే ఇక్కడకు రప్పించి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాగా, సూర్యాపేటకు చెందిన సుమన్ మెడికల్ హాల్ నిర్వాహకుడు యామా ప్రభాకర్ మందులను ఉచితంగా పంపిణీ చేసినట్లు వెల్లడించారు. అనంతరం ఇంజినీరింగ్ చదువుతున్న నిరుపేద విద్యార్థిని మందడి రోహితకు ఉచితంగా ల్యాప్‌టాప్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గవ్వ మహేందర్‌రెడ్డి, చిలుముల సునీల్‌రెడ్డి, చిలుముల శ్రీనివాస్‌రెడ్డి, కట్కూరి చంద్రారెడ్డి, చిలుముల సైదిరెడ్డి, వెన్న వెంకట్‌రెడ్డి, నూకల రవీందర్‌రెడ్డి, సూరం అనిల్‌రెడ్డి, గింజల నారాయణరెడ్డి, దండ వెంకట్‌రెడ్డి, కాకి మల్లారెడ్డి, అంజద్‌అలీ, ఎల్మినేటి అభినయ్ పాల్గొన్నారు.

'నవోదయ విద్యాలయాన్ని చివ్వెంలలో ఏర్పాటు చేయాలి'

చివ్వెంల, డిసెంబర్ 15: కేంద్ర ప్రభుత్వం సూర్యాపేట జిల్లాకు మంజూరు చేసిన జవహర్ నవోదయ కేంద్రీయ విద్యాలయాన్ని చివ్వెంల మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని తెలంగాణ యువజన సంఘం మండలాధ్యక్షుడు చెరుకు నగేశ్ ఆదివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. చివ్వెంల మండలం మీదుగా మూడు జాతీయ రహదారుల ద్వారా రవాణా సౌకర్యం ఉందని, విద్యాలయం నిర్మాణానికి సైతం అనుకూలమైన ప్రభుత్వ భూములు ఉన్నట్లు తెలిపారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 15: జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో నేడు మాక్సి శరత్ లేజర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దండ శ్యామ్‌సుందర్‌రెడ్డి, సుదగాని నాగేశ్వర్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెన్షనర్లు తమ హెల్త్‌కార్డులతో వచ్చి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరుకావాలి'

నూతనకల్, డిసెంబర్ 15: తాసీల్దార్ కార్యాలయంలో నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని తాసీల్దార్ శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని తెలిపారు. తమ సమస్యలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని పేర్కొన్నారు.

కాసులే లక్ష్యం..!

● బాధితుడు అయినా.. నిందితుడు అయినా ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్న కొందరు పోలీసులు

● న్యాయం కోసం స్టేషన్లకు వెళ్లాలంటేనే జంకుతున్న జనం

ఇటీవల రమణ (మార్చిన పేరు) అనే ఓ బాధితుడు తనను బెదిరిస్తున్నాడంటూ ఓ వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే, సదరు వ్యక్తిని స్టేషన్‌కు తీసుకొచ్చేందుకు డబ్బులు కావాలంటూ పోలీసులు రోజుకు మూడు, నాలుగు సార్లు బాధితుడికి ఫోన్ చేయడంతో రూ.3 వేలు పంపించాడు. అనంతరం సదరు నిందితుడి నుంచి కూడా కొంతమొత్తం తీసుకొని ఏమీ అనకుండా పంపించేశారు పోలీసులు. అంతేకాకుండా మళ్లీ స్టేషన్ నుంచి బాధితుడికి ఫోన్ చేసి మీరు ఫిర్యాదు చేసిన వ్యక్తిని తీసుకొచ్చి కొట్టాం.. ఖర్చుల కోసం డబ్బులు పంపించాలని అడిగారు. దీంతో విస్తుపోయిన బాధితుడు కేసు వద్దు ఏమొద్దు అంటూ ఫోన్ పెట్టేశాడు. పేరు బహిర్గతం చేయడానికి సాహసించని సదరు బాధితుడు నమస్తే తెలంగాణకు ఈ రకంగా తన అనుభవాన్ని వివరించాడు.

– సూర్యాపేట, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ)

జిల్లాలో కొందరు ఖాకీల కక్కుర్తితో పోలీసు శాఖపై అవినీతి మచ్చ పడుతోంది. అన్యాయం జరిగిందంటూ స్టేషన్‌కు వచ్చిన బాధితుడైనా, నిందితుడైనా విడిచిపెట్టకుండా డబ్బులు దండుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిందితులను తీసుకురావాలంటే వాహన, ఇతర ఖర్చుల కోసం ఫిర్యాదుదారుడు చెల్లించాల్సిందే. ఇక నిందితుడి నుంచి సైతం కొట్టకుండా ఉండేందుకని, స్టేషన్ బెయిల్‌కు అని వేలకు వేలు పిండేయడమే. దీంతో అనేక మంది బాధితులు ఫిర్యాదు చేయకుండా బయట పెద్ద మనుషులను ఆశ్రయించడమో లేక ఇతర మార్గాలను ఎంచుకొని సమస్యను పరిష్కరించుకుంటున్నారు తప్ప పోలీసుల స్టేషన్‌లో ఫిర్యాదుకు వెనుకాడుతున్నట్లు తెలుస్తోంది. ఉన్నత చదువులు చదువుకుని, పరువుగా ఉంటున్న కుటుంబాలు చివరికి ఎందుకు ఫిర్యాదు చేశామా అనే రీతిలో పోలీసుల ప్రవర్త ఉందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అందరు అధికారులు, సిబ్బంది అలా లేకపోయినా కొంతమంది చేస్తున్న పని పోలీసు శాఖ మొత్తం మీద ప్రభావం చూపిస్తుంది.

ఫిర్యాదుతో పాటు ముడుపులు ఇవ్వాల్సిందే..

స్టేషన్‌కు వచ్చిన బాధితులు ఫిర్యాదుతో పాటు ముడుపులు చెల్లించాలి.. లేదంటే ఎన్ని రోజులు స్టేషన్ చుట్టూ తిరిగినా న్యాయం లభించే పరిస్థితి లేదు. ముడుపులు ఇవ్వక ముందు నెలల తరబడి మూలకు పడిన కేసులు కూడా ఎంతోకొంత ఇవ్వగానే గంటల వ్యవధిలో పూర్తవుతుండడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. నిందితులను తీసుకొచ్చేందుకు పోలీసులకు ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసేందుకు అయ్యే వాహన ఖర్చును ఫిర్యాదుదారుడే భరించాలని కొందరు పోలీసులు చెబుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సొంత ఖర్చులు పెట్టుకొని నిందితుడిని తీసుకురావాలా అని స్వయంగా స్టేషన్‌లోని ఉన్నత స్థాయి అధికారి స్వయంగా పేర్కొనడం గమనార్హం.

ఆరోపణలు ఎదుర్కొనే వ్యక్తికి చుక్కలు..

ఫిర్యాదుదారు నుంచి చేతికి డబ్బులు అందిన తర్వాత ఆరోపణలు ఎదుర్కొనే వ్యక్తి వ్యథ అంతా ఇంతా ఉండదు. ఆరోపణలు ఎదుర్కొనే వ్యక్తి కోసం వెళ్లే పోలీసులు అతన్ని పట్టుకున్నప్పటికీ ఎంతో కొంత డబ్బులు తీసుకొని అందుబాటులో లేడని ఉన్నతాధికారులకు చెప్పడం.. మరో వారం, పది రోజుల తర్వాత మళ్లీ వెళ్లి అధికారులు స్టేషన్‌కు రమ్మంటున్నారు.. అలా వచ్చి ఇలా వెళ్తే సరిపోతుంది.. అంతా మేం చూసుకుంటాం అంటూ ప్రయాణ ఖర్చులు తీసుకొని స్టేషన్‌కు తీసుకొస్తారు. ఇక అక్కడ మళ్లీ మొదలవుతుంది బాదుడు. స్టేషన్‌లో కొట్టకుండా ఉండేందుకు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు సదరు వ్యక్తి స్థాయిని బట్టి వసూలు చేస్తారు. స్టేషన్ బెయిల్ కోసం మరో పది వేలు, చివరకు స్టేషన్‌లో ఉన్నందుకు గల్లీ పుడ్ తీసుకొచ్చి ఇచ్చి స్టార్ హోటల్ బిల్లు వసూలు చేస్తున్న ఘనులు కూడా ఉన్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతరు..

ఫిర్యాదుపై వెంటనే స్పందించి నిందితులను తీసుకురావాలని ఉన్నతాధికారులు సిబ్బందిని ఆదేశించినా వాటిని పాటించడం లేదు. కిందిస్థాయి సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండగా అధికారులు ఎవరూ కట్టడి చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరిస్తూ స్టేషన్లలో జరిగే వసూళ్ల పర్వంపై దృష్టి సారించాలని పలువురు బాధితులు కోరుతున్నారు. ఈ విషయమై సూర్యాపేట డీఎస్పీ జి.రవిని వివరణ కోరగా.. డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమకు ఎలాంటి ఫిర్యాదులు అందడం లేదని, ఎవరు కూడా పోలీసులకు డబ్బులు ఇవ్వవద్దని, ఒకవేళ అడిగితే నిర్భయంగా ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

వాడవాడలా సీపీఐ వందేళ్ల వేడుకలు

● పార్టీ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు

కరపత్రం ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

గరిడేపల్లి, డిసెంబర్ 15: సీపీఐ వందేళ్ల వేడుకలను వాడవాడలా నిర్వహించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండలంలోని గానుగబండ గ్రామంలో వేడుకల కరపత్రాలను నాయకులతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశానికి మొట్టమొదటగా సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని డిమాండ్ చేసిన పార్టీ సీపీఐ అని గుర్తుచేశారు. పార్టీ బలోపేతానికి నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, పంగ సైదులు, మెండే లింగరాజు, తాళ్ల తిరపయ్య, షేక్ నబిసాహెబ్, ఈశ్వరాచారి, నర్సింహారావు, వెంకటేశ్వర్లు, అచ్చయ్య, పోకల ఆంజనేయులు, సురభి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పంటల సాగుపై రైతులకు అవగాహన

రైతులకు అవగాహన కల్పిస్తున్న అగ్రికల్చర్ విద్యార్థినులు

గరిడేపల్లి, డిసెంబర్ 15: మండలంలోని గడ్డిపల్లి కేవీకే ఆధ్వర్యంలో మల్లారెడ్డి విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థినులు ఆదివారం పంటల సాగుపై పొనుగోడు గ్రామ రైతులకు అవగాహన కల్పించారు. మట్టికి బయోఫంగిసైడ్లను అనువర్తింపజేయడంపై వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు విత్తనాల శుద్ధిలో బయోఫంగిసైడ్లను ఉపయోగించడం వలన పంటల్లో వ్యాధుల నియంత్రణ, వృద్ధి ప్రోత్సాహం సాధ్యమవుతుందని తెలిపారు. నేల ద్వారా వచ్చే తెగుళ్ల సమస్యను అరికట్టవచ్చని పేర్కొన్నారు. అదే విధంగా శిలీంధ్ర సంహారిణుల ప్రాముఖ్యతపై రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు దీప్తి, గౌతమి, కీర్తి, లక్ష్మీ ప్రసన్న, రైతులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

కోదాడ రూరల్, డిసెంబర్ 15: పట్టణ పరిధిలోని లక్ష్మీపురం కాలనీకి చెందిన కొండ వెంకటేశ్వర్లు, చిట్యాల నరసింహారావు అనే వ్యక్తుల ఇండ్లలో అక్రమంగా నిల్వ ఉంచిన 25 క్వింటాల రేషన్ బియ్యాన్ని డిప్యూటీ తాసీల్దార్ రాంరెడ్డి సమాచారంతో ఆదివారం కోదాడ పట్టణ పోలీసులు పట్టుకున్నారు. వారికి కాలనీకి చెందిన డీలర్ మాణిక్యం, కోటేశ్వరరావు బియ్యం విక్రయించినట్లు పోలీసులు తెలిపారు. వెంకటేశ్వర్లు, నరసింహారావుతో పాటు డీలర్‌పై ఎస్సై సైదులు కేసు నమోదు చేశారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

● సీపీఐ మండల కార్యదర్శి ప్రభాకర్ గౌడ్

నూతనకల్, డిసెంబర్ 15: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని సీపీఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పిందని, అధికారం చేపట్టి ఏడాది గడుస్తున్నా పూర్తిస్థాయిలో వాటిని అమలు చేయడం లేదన్నారు. అసలు కొన్ని హామీల ఊసెత్తకుండా ప్రజలను మోసం చేస్తోందని పేర్కొన్నారు. రైతు భరోసా, నిరుద్యోగ భృతి, పింఛన్ల పెంపు, ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యమకారులకు ఇంటి స్థలం తదితర హామీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ సమావేశంలో సైదులు, వీరమల్లు, నాగన్న, అవిలయ్య, సూరయ్య నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

'మాజీ ఎమ్మెల్యే కిశోర్ జన్మదిన వేడుకలను జయప్రదం చేయాలి'

అర్వపల్లి, డిసెంబర్ 15: మండల కేంద్రంలో నేడు నిర్వహించనున్న తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ జన్మదిన వేడుకలను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఉదయం యోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం వై జంక్షన్‌లో కేక్ కట్ చేయనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరు కావాలని కోరారు.

నాగారం: మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా మండల కేంద్రంలో ఉదయం 9 గంటలకు కేక్ కట్ చేయనున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

'వన్ మెన్ కమిషన్ గడువు పొడిగించాలి'

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 15: ఎస్సీ వర్గీకరణ అంశం విచారణకు నియమించిన వన్ మెన్ కమిషన్ గడువు మరో ఆరు నెలలు పెంచాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తలమళ్ల హసేన్ డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కమిషన్‌కు ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాల నుంచి, అన్ని జిల్లాల నుంచి సమాచారం రాలేదన్నారు. పూర్తి సమాచారం రావడానికి, వచ్చిన వినతులు అధ్యయనం చేసేందుకు మరో ఆరు నెలల గడువు పెంచాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 15 రోజుల్లో వర్గీకరణ చేపడతామని చేసిన ప్రకటన తొందరపాటు చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామర్ల జానయ్య, కార్యదర్శి నామ లింగయ్య, న్యాయవాది ఏడిండ్ల అశోక్, ఆనందరావు, బిక్షం పాల్గొన్నారు.

'సహకార సంఘాల సేవలను వినియోగించుకోవాలి'

● ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతి రెడ్డి

కాపుగల్లులో గోదాంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతి రెడ్డి

కోదాడ రూరల్, డిసెంబర్ 15: రైతుల ఆర్థికాభివృద్ధికి సహకార సంఘాలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం గుడిబండ సహకార సంఘం షాపింగ్ కాంప్లెక్స్, కాపుగల్లులో రూ.70 లక్షల నాబార్డు నిధులతో నిర్మించిన గోదాంను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. అనంతరం గుడిబండ, తొగర్రాయి, చిమిర్యాల, మంగళితండాల్లో పంచాయతీ, అంగన్‌వాడీ కేంద్రాల భవనాల నిర్మాణానికి, చిమిర్యాల నుంచి మంగలితండా, గుడిబండ ఎస్సీకాలనీ నుంచి కాపుగల్లు రోడ్డు వరకు నూతన రోడ్ల నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలి

● మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాగేశ్వర్‌రావు

సమావేశంలో మాట్లాడుతున్న కోలా నాగేశ్వర్‌రావు

హుజూర్‌నగర్, డిసెంబర్ 15: మున్నూరు కాపులు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోలా నాగేశ్వర్‌రావు అన్నారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నాగసైదయ్య, కామిశెట్టి వెంకటేశ్వర్లు, వెంకటయ్య, శ్రీనివాసు, లక్ష్మయ్య, వెంకటేశ్వర్‌రావు, సతీశ్ పాల్గొన్నారు.

'రైతులు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి'

రైతులతో మాట్లాడుతున్న సిరి ఫౌండేషన్ చైర్మన్ గోపి

నడిగూడెం, డిసెంబర్ 15: రైతులు ప్రకృతి వ్యవసాయం చేపట్టి భూమిని ఆరోగ్యవంతంగా ఉంచాలని సిరి ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి గోపి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. కుటుంబ ఆరోగ్యం కోసం ఒక అరెకరంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని కోరారు. దీంతో నేల ఆర్యోగంగా ఉండడంతో పాటు నాణ్యమైన దిగుబడి వస్తుందన్నారు. రసాయన ఎరువులకు బదులుగా ఘన జీవామృతం లేదా ద్రవ జీవామృతం తయారు చేసుకొని వాడితే నేల సారం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ

తిరుమలగిరి, డిసెంబర్ 15: తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ ఆదివారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్డులను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేశ్, జనార్దన్, శాగంటి రాములు, హీరునాయక్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన

తిరుమలగిరిలో స్థలాన్ని పరిశీలిస్తున్న నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షుడు జైహింద్ గౌడ్ తదితరులు

తిరుమలగిరి, డిసెంబర్ 15: తిరుమలగిరిలోని తెలంగాణ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటుకు నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షుడు పంజాల జైహింద్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పరిటాల రవి, ఎం.శ్రీకాంత్, జి.రమేశ్, ఎన్.వీరమల్లు, రాము గౌడ్, రాంచంద్రన్ గౌడ్, అశోక్, నరేశ్ పాల్గొన్నారు.

నాగారం: తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పులుసు వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని పస్తాల గ్రామంలో పాపన్న విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. పంజాల జైహింద్‌గౌడ్, పరిటాల రవికుమార్ గౌడ్, తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొలకపూరి శ్రీకాంత్‌గౌడ్, రమేశ్, అబ్బయ్య, వెంకన్న, రాములు, లింగయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

వీరాచారికి జాతీయ సాహితీ సేవా పురస్కారం

జాతీయ సాహితీ సేవా పురస్కారాన్ని అందుకుంటున్న డాక్టర్ వీరాచారి

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 15: జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ పోతుగంటి వీరాచారి జాతీయ సాహితీ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా మంత్రాలయంలో పరిమళ విద్యానికేతన్‌లో ఆదివారం నిర్వహించిన 142వ జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో వీరాచారి పాల్గొని కవితా గానం చేశారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షులు జి.ఈశ్వరిభూషణం, జాతీయ కార్యదర్శి డాక్టర్ పార్థసారథి చేతుల మీదుగా జాతీయ సాహితీ సేవా పురస్కారాన్ని అందుకున్నారు.

'అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు'

హుజూర్‌నగర్‌లో సర్వే చేపడుతున్న అధికారులు

హుజూర్‌నగర్, డిసెంబర్ 15: అర్హులనే ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక చేస్తామని హుజూర్‌నగర్ మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్ త్రివేణి అన్నారు. సర్వేలో భాగంగా ఆదివారం మున్సిపాలిటీ అధికారులతో కలిసి వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిరుపేదలను గుర్తించి ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంటల్ ఏఈ రాజశేఖర్ , మెప్మా సిబ్బంది పాపయ్య, ఆర్పీలు దుర్గా, నాగమణి, నళిని పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చింతలపాలెం, డిసెంబర్ 15: ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని వజినేపల్లి గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ అంతిరెడ్డి కథనం ప్రకారం.. వజినేపల్లికి చెందిన పాతకోటి మురళి (22) తన స్నేహితులతో కలిసి ద్విచక్ర వాహనంపై దొండపాడు వైపు వెళ్తుండగా, దొండపాడు నుంచి వజినేపల్లి వస్తున్న మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మురళి అక్కడికక్కడే మృతిచెందాడు. స్నేహితులకు గాయాలవడంతో వారిని ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ అంతిరెడ్డి తెలిపారు.

'మహాగర్జన సభను జయప్రదం చేయాలి'

నడిగూడెం, డిసెంబర్ 15: హైదరాబాద్‌లో ఈ నెల 19వ తేదీన నిర్వహించనున్న మాదిగ మహాగర్జన సభను విజయవంతం చేయాలని టీ ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షుడు చింతా బాబు మాదిగ కోరారు. మహాగర్జనను విజయవంతం చేయాలని కోరుతూ మోతె మండలం నుంచి చేపట్టిన బైక్ ర్యాలీ ఆదివారం మండలంలోని కాగిత రామచంద్రాపురం చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో మాదిగలు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ నామినేటెడ్ పోస్టుల్లో సముచిత న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఇప్పటి వరకు ఆ హామీ నెరవేర్చలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బాణాల అబ్రహం, ముక్కం టి, కందుకూరి నాగేశ్వరరావు, కొత్తపల్లి నరహరి, కాశయ